1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 5 జూన్ 2023

వర్ష బీభత్సం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు
- లేచిపోయిన ఇంటి పైకప్పులు





నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో ఆదివారం మధ్యాహ్నం వర్షం బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా భారీ వర్షం పడడంతో.. మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. పలు ఇంటి పైకప్పులు విరిగిపడ్డాయి. దీంతో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉమ్మడి మండల పరిధిలోని మిన్పూర్, కోడూర్, ఇసోజిపేట, గొంగుళూరు, గంగోజిపేట, తాడుదాన్‌పల్లి, శివంపేట, వెండికోల్, వెంకట కిష్టాపూం తదితర గ్రామాల్లో వర్షం అధికంగా కురిసింది. పలు గ్రామాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే తడిసిపోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. అలాగే అకాల ఇండ్లు దెబ్బతిన్న నిరుపేదలకు నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఐబి నుండి కలెక్టరేట్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా తప్పించాలన్నారు. ఎఫ్ఐఆర్ ఆధారంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వేధింపుల ఘటనలు మరోకసారి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బేటి బచావో బేటి పడావో అన్న ఘనమైన నినాదం ఇచ్చిన ప్రధాని మోడీ.. ఢిల్లీ నడిబొడ్డున ఆడపిల్లల అర్తనాదాలు పట్టించుకోకపోవడం చాలా విచారకరమని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే క్రీడాకారులను ప్రభుత్వం ఎంతో గౌరవంగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం.. గత నెల రోజులుగా మహిళా రెజర్లు పోరాటం చేస్తున్నా పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి. సాయితేజ, కష్ణంరాజు చందర్ రాథోడ్, నాయకులు శ్యాం ప్రసాద్, కిష్టయ్య, కష్ణ ,జగన్మోహన్, పూలమ్మ, సాయన్న, లక్ష్మయ్య, నరేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి తూట్లు కాలుష్యంతో పాట్లు



- అధికారుల అలసత్వం.. పరిశ్రమల నిర్లక్ష్యం వెరసి ప్రజలకు ప్రాణసంకటం

నవతెలంగాణ జిన్నారం

పర్యావరణంతో మనిషి జీవన విధానం ఆధారపడింది. అభివృద్ధి, నవీనీకరణ, ఆధునికపరమైన అవసరాల నెపంతో పర్యావరణానికి తూట్లు పొడిచేలా ప్రపంచవ్యాప్తంగా నేడు కళ్ల ముందు కనిపిస్తున్న పరిస్థితులపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ప్రతి ఏడు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు, కార్యక్రమాలు విశ్వ వ్యాప్తంగా నిర్వహిస్తున్నా... పర్యావరణ పరిరక్షణ విషయంలో ఆలోచనలు మాత్రం శిఖరాగ్రస్థాయిలో ఉంటున్నా అమలు తీరు ఏమిటనే ప్రశ్నకు జవాబులు మాత్రం వెతుక్కోవాల్సిందే. కాలుష్యంతో ప్రతిరోజు కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఎదురవుతోందంటూ పారిశ్రామిక మండలమైన జిన్నారంవాసులు ఆందోళన చెందుతున్నారు. పర్యావరణ దినోత్సవాలు ప్రతి సంవత్సరం రావడం



పోవడం షరా మామూలుగానే మారుతోంది. మన బతుకు చిత్రంలో మాత్రం కాలుష్యం ఏదో ఒక రకంగా నిను వీడని నేను అన్న చందంగా దాపురించిందంటూ ఈ ప్రాంత వాసులు లబోదిబోమంటున్నారు. 1980-1990 దశకంలో ఈ ప్రాంతానికి పరిశ్రమలు వచ్చాయంటే సంతోషించామే తప్ప పరిశ్రమల మాటున తీవ్రమైన కాలుష్యం కూడా వస్తుందని గుర్తించలేకపోయామంటూ జిన్నారం మండల పరిధిలో గడ్డపోతారం, చెట్ల పోతారం, అలీ నగర్, కిష్టయ్య పల్లి, కాజిపల్లి, వావిలాల, జిన్నారం, సల్తార్, కొర్లకుంట, మంత్రి కుంట, మాదారం, కొడకంచి గ్రామాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్యం.. పెనుభూతం

జిన్నారం మండల ప్రజలను వివిధ పారిశ్రామిక వాడల్లో గల కాలుష్య కారకమైన పరిశ్రమల మూలంగా నిత్య నరకాన్ని అనుభవించాల్సి వస్తుందంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం రాత్రులు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా వాయు కాలుష్యం పెరిగిపోవడంతో ప్రజారోగ్యానికి ప్రాణసంకటంగా పరిణమించిందంటూ పలువురు తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. దట్టమైన పొగలు వివిధ పరిశ్రమల నుంచి వెలువడుతుండడం శ్వాస పీల్చుకోవడానికి కూడా ఒక్కోసారి తీవ్రమైన ఇబ్బందికి లోనుకావడం పరిపాటిగా మారిందంటూ గడ్డపోతారం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిశ్రమలకు కాసులు.. ప్రజలకు కాలుష్యం

రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాద్ కు అత్యంత చేరువలో గల జిన్నారం మండలంలో ఇబ్బడి ముబ్బడిగా కాలుష్య కారకమైన పరిశ్రమలు ఏర్పాటు చేశారు. కాలుష్యం ప్రజలకు.. కాసులు యాజమాన్యాలకు అన్న చందంగా మారిందంటూ పలువురు ఆవేదన వెలిబుచ్చారు.

నిఘా చర్యలు పెంచాలి

ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలను కచ్చితంగా నిర్ధారించేందుకు పీసీబీ అధికారులు మరింతగా నిఘా పెంచా లని స్థానికులు కోరుతున్నారు. ఉత్పత్తుల యావలో పడి కాలుష్యం నివారించాలనే ధ్యాసను పరిశ్రమలు పూర్తిగా విస్మరిస్తున్నాయి. స్వచ్ఛమైన వాతావరణాన్ని కాలుష్యం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమా డుతున్న పరిశ్రమలపై ఉక్కుపాదం మోపాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. వాయు కాలు ష్యంతో ఉక్కిరిబిక్కిరైన తాము ఇటీవల కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, యాజమా న్యాల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ నడిరోడ్డుపై బైఠాయింపు ధర్నాలకు దిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం అని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జోగుతున్న పీసీబీ అధికారులు



తీవ్రమైన కాలుష్యంతో స్థానిక ప్రజల సతమతమవుతుంటే మండల విభాగం అధికారులు మొద్దు నిద్రలో ఉంటున్నారు. ఇటీవల స్థానికంగా వాయు కాలుష్యం శృతిమించి పోవడం, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు అనారోగ్యం బారిన పడుతున్నారు. కాలుష్యానికి కారణభూతమైన పరిశ్రమలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన పీసీబీ అధికారుల్లో స్పందన కనిపించడం లేదు. ఇలాంటి దారుణమైన పరిస్థితులను ఇంకెన్నాళ్లు ఈ ప్రాంత ప్రజలు భరించాలి.

\- జానాబాయి, ఎంపీటీసీ

శాశ్వతమైన పరిష్కారం ఇంకెప్పుడు?



ఈ ప్రాంతంలో విపరీతమైన కాలుష్యం కారణంగా అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. కాలుష్యం విషయమై పీసీబీ అధికారులను ప్రశ్నిస్తే ఏదో మొక్కుబడిగా తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. శాశ్వతమైన పరిష్కార చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా పీసీబీ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి.

\- నారాబోయిన నర్సింగ్‌రావు

చర్యలు తీసుకుంటాం

కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమలపై మరింత కట్టుదిట్టమైన నిఘా పెంచుతాం. ప్రస్తుతం మాకు సిబ్బంది కొరత ఉంది. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన సందర్భంలో వెంటవెంటనే చేరుకోవడంలో కొంత జాప్యం జరుగుతోంది. ఫిర్యాదు అందిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.

\- కుమార్‌పాఠక్, పీసీబీ ఈఈ

రాష్ట్రస్థాయికి రెండు ప్రాజెక్టుల ఎంపిక

స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్‌కు ఐదుగురు విద్యార్థులు



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్రస్థాయిలో 2022- 23 సంవత్సరానికి స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ పోటీలలో జిల్లా నుండి రెండు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 70 ప్రాజెక్టులు/ ఐడియాస్ ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో సిద్దిపేట అర్బన్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందపల్లి నుండి వైష్ణవి, జోష్ణ రూపొందించిన ప్రాజెక్టు/ ఐడియా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) ములుగు నుండి సంజన, విష్ణుభవాని, రక్షిత రూపొందించిన ప్రాజెక్టు/ ఐడియా ఎన్నికైనట్లు తెలిపారు. మందపల్లి పాఠశాల విద్యార్థులు రూపొందించిన లేబర్ వర్క్ ఉమెన్ చైల్డ్ కేర్, ములుగు విద్యార్థుల రూపొందించిన బార్కోడ్ స్కానర్ కన్వర్ట్ టు టెక్స్ వాయిస్ మెసేజ్ అనే ప్రాజెక్టు రూపొందించారని తెలిపారు. ఇవి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగపడే విధంగా ఉన్నందున ఇవి రాష్ట్రస్థాయికి ఎన్నికైనట్లు తెలిపారు. ఈనెల 20 నుండి 22 వరకు రాష్ట్రస్థాయి బూట్ క్యాంపు హైదరాబాదులో ఉంటుందని, అదేవిధంగా గ్రాండ్ ఫినాలే పోటీలు హైదరాబాద్ లో జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎన్నికైన విద్యార్థులను, గైడ్ ఉపాధ్యాయులు సునీత , విద్యావతిలను అభినందించారు.

క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామీణ స్థాయిలోని యువత పూర్తి స్థాయిలో క్రీడలపై ఆసక్తిని పెంచుకుని రాష్ట్ర స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివ్వగోని పెంటాగౌడ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన సుమారు 110 మంది యువకులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని వారికి ఎలాంటి సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. క్రీడా మైదానంను చదునుచేసి సుందరంగా ఏర్పాటు చేస్తానని ప్రతి రోజు యువకులు క్రీడలలో నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలోని యువతలో దాగివున్న నైపుణ్యాన్ని బయటకు తీయడానికే గ్రామ స్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. చిన్న తనంనుండే క్రీడలపై శ్రద్ధ పెట్టాలని ఇతర అనవసర వాటిపై కాకుండా క్రీడపై దృష్టిని సారించాలని తెలిపారు. సీఎంకప్‌లో మండల స్థాయిలో వాలీ బాల్ ఆటలో గ్రామానికి చెందిన జట్టు రెండవ స్థానం కైవసం చేసుకుందని అదే నైపుణ్యాన్ని పెంచుకుంటూ జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి వరకు జట్టు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌లతో పాటు గ్రామంలోని పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

నూతన ఐటీఐ కళాశాలను ప్రారంభిస్తాం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో రూ.4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనుల్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. పనుల్ని వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నూతన అకాడమిక్ ఇయర్ లోనే నూతన ఐటిఐ కళాశాలను అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి,దివిటి కనకయ్య,ఆస యాదగిరి,కో ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,బిఆర్ఎస్ నాయకులు రొట్టే రాజమౌళి,గన్నె భూమిరెడ్డి,కొత్త కిషన్ రెడ్డి,నందాల శ్రీకాంత్,చింతల కృష్ణ,పాపని సురేష్ గౌడ్ పలువురున్నారు.

దొరల పాలనకు చరమగీతం పాడండి

- మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ
- ఇచ్చిన మాట నిలబెట్టడమే కాంగ్రెస్ ధ్యేయం
- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ముదిమాణిక్యం సర్పంచ్, 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు




నవ తెలంగాణ-పుల్కల్




తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన సాగుతున్నదని.. వచ్చే ఎన్నికల్లో ఈ పాలనకు చరమగీతం పాడాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ పడమటి అరుణ యాదగిరి బీఆర్ఎస్ నుంచి ఆదివారం రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయనతోపాటు పుల్కల్ ఉమ్మడి మండలం నుంచి సుమారు 200 మంది బబీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకు న్నారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు అప్పుల పాలవడమే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క సర్పంచ్‌ని గానీ, ఎంపీటీసీలను గానీ ఏ ఒక్కరోజు కూడా ఇబ్బందులు పెట్టలేదన్నారు. గ్రామాలలో చేసిన అభివద్ధి పనులకు వెంటనే బిల్లులు చెల్లించి గ్రామాలను అన్ని విధాలుగా అభివద్ధి చేసిన ఘనత తమ పార్టీదేనన్నారు. కానీ ఇప్పుడున్న నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆస్తులను, భూములను అన్యాక్రాంతంగా చేయడం దురదష్టకరమ న్నారు. ఇలాంటి నాయకులను తరిమికొట్టే సమయం వచ్చిందని .. ఇప్పుడైనా ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గారెడ్డి, చౌటకూర్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్, పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, సింగూర్ జీవన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

30 మంది యువకులు కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. ఆదివారం నంగునూరులో ఖానాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ కండువాకప్పి పార్టీ లోకి చేర్చుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబ పాలనలో విసుగు చెందిన తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.కర్ణాటకలో 40 శాతం కమీషండ్ల అవినీతికి పాల్పడ్డ బీజేపీని బొంద పెట్టినట్టు 30 శాతం కమీషండ్ల కేసీఆర్ ప్రభుత్వన్ని బొందపెట్టడానికి ఇక్కడి ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజల కోసం పని చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలుసుకున్న వారందరు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిని వారందరిని కడుపులో పెట్టుకుని చూసుకుంటామని హామీ ఇచ్చారు. పెరుక నవీన్, మోత్కూరి ప్రవీణ్,ఘనపురం రమేష్,ఘనపురం నరసింహ్మ,నంగునూరు నాగేష్, పెరుక హరీష్,ఘనపురం ప్రణయ్, బి. నవీన్, బి దినేష్,జి కిరణ్, మాధవ్, ఎం. రణధీర్ లతో కలిసి 30 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్, యస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు అనరాజు నాగరాజు, గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్,దేవులపల్లి చింటూ, దేవులపల్లి శ్రీకాంత్, జాప తిరుపతి,జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

మంజీరనదిపై భారీ వంతెన.. మరి దారి?

- రూ.12 కోట్లతో వంతెన నిర్మాణం
- మెదక్ జిల్లావైపు 4 కిలోమీటర్ల రహదారి పూర్తయితేనే వంతెన ఉపయోగంలోకి వస్తుంది
- రోడ్డు పూర్తయితే 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది

నవతెలంగాణ-పాపన్నపేట

మెదక్, కామారెడ్డి జిల్లాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు రూ.33 కోట్ల వ్యయంతో మంజీర నదిపై భారీ వంతెన, కామారెడ్డి జిల్లాలో రెండు వరుసల రహదారి నిర్మాణం పనులు దాదాపు పూర్తయ్యాయి. మెదక్ జిల్లా పరిధిలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఇరు జిల్లాల మధ్య వ్యాపార సంబంధాలు పెరుగుతాయి. 2015లో వంతెన నిర్మాణానికి రూ. 12 కోట్లు, కామారెడ్డి జిల్లాలోని తాండూర్ గేట్ నుంచి తాండురు, వెంకంపల్లి మీదుగా వంతెన వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం కోసం రూ.21 కోట్లు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణం కోసం విలువైన భూములు కోల్పోతున్నామని రైతులు కోర్టుకు వెళ్లడంతో కొంత కాలం పనులు జరగలేదు. పరిహారం ఇచ్చిన తరువాత పనులు చేపట్టారు. అటవీ వివాదంతో కొద్దిమేర పనులు ఆగిపోయినా మిగతా పనులు దాదాపు పూర్తయ్యాయి. మంజీర మీద భారీ వంతెన అందుబాటులోకి వచ్చింది. వంతెన నుంచి ముద్దాపురం రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. మెదక్ జిల్లాలోని ఏడుపాయలవన దుర్గమాత దర్శనానికి కామారెడ్డి జిల్లా నుంచి ప్రతి నిత్యం ఎంతో మంది వెళ్తుంటారు. రోడ్డు అందుబాటులోకి వస్తే రాకపోకలు సులువవుతాయి.

40 కిలోమీటర్లు తగ్గే అవకాశం

మెదక్ జిల్లా వాసులు ముఖ్యంగా పాపన్నపేట, పెద్ద శంకరంపేట, టేక్మాల్, ఏడుపాయలకు వచ్చే భక్తులతో పాటు తదితర మండలాల ప్రజలు కామారెడ్డి జిల్లాలోని గోపాల్ పేట, ఎల్లారెడ్డి మండలానికి వెళ్లాలంటే మెదక్ మీదుగా దాదాపు 50 కిలోమీ టర్లు ప్రయాణించాలి. ముద్దపూర్ వెంకంపల్లి మీదుగా మంజీరపై నిర్మించిన వంతెన ద్వారా వెళ్లగలిగితే కేవలం 10 కిలోమీటర్లే ఉంటుంది.

రెండు జిల్లాల మధ్య సంబంధాలు మెరుగు

కామారెడ్డి నిజాంబాద్ జిల్లా ప్రజలతో నిత్యం రాకపోకలు ద్వారా ఏడుపాయలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగి వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుంది. మంజీర నదిపై వంతెన నిర్మాణం ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ గతంలో కూడా ముద్దపురం వెంకంపల్లి మధ్యలో పుట్టి, నాటు పడవ, ద్వారా ప్రయాణం చేసేవారు. వంతెన పూర్తయితే ఎల్లారెడ్డి వైపు దగ్గరవుతుంది. దాదాపు 40 కిలోమీటర్ల మేర దూరభారం తగ్గుతుంది. మంజీర మీద వంతెన లేక ఎన్నో దశా బాలుగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులుపడ్డారు. ఇప్పుడు వంతెన పూర్తయ్యింది. మెదక్ జిల్లాలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆశలు అడియాసలయ్యాయి.

మెదక్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం



నిధుల మంజూరు చేయడంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నిర్లక్ష్యం ఎక్కువైంది. కామారెడ్డి జిల్లాలో రోడ్డు పనులు పూర్తయ్యాయి. మెదక్ జిల్లాలో పూర్తి కాకపోవడానికి ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణం. ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తిచేసి పాపన్నపేట మండలం ప్రజలకు బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలి. ఇరు జిల్లాల మధ్య రహదారిని కలపాలి.

\- ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ రైతు నాయకులు

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము




నవతెలంగాణ-కోహెడ

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదులమ్మ చెట్టు నీడలో అంటూ కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 పదోవతరగతి విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 21 సంవత్సరాల అనంతరం ఈ వేదిక ద్వారా సుమారు 8 గ్రామాలకు చెందిన విద్యార్థులందురు ఏకమై తమ చిన్ననాటి జ్ఞాపకాలతో ఆటపాటలతో సందడి సందడిగా ఆడిపాడారు. సుమారు 150 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రస్తుతం వివిధ రంగాలలో రాణిస్తున్నారు. ఈ వేదికపై తమ మిత్రులకు ఎవరెవరు ఏఏ రంగాలలో కొనసాగుతున్నారో తెలుపుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇదే పాఠశాలలో చిన్ననాడు చదువుకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గురువులు ఓదెలు కుమార్, శ్రీరామ్, శ్రీనివాస్ గౌడ్, లతీఫ్, మీర్జా, హాజరై నాటి విద్యార్థులను చూసి ముచ్చటిస్తూ మురిసిపోయారు. పూర్వ విద్యార్థులు బాల్ రెడ్డి, ఖమ్మం తిరుపతి, ఖమ్మం రమేష్, కొంకటి జితేందర్, చందు, సందీప్ రావు, అసిఫ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కిరణ్, రమేష్, నజ్జు, తదితరులు పాల్గొన్నారు. 21 సంవత్సరాల అనంతరం పదోతరగతి విద్యార్థులందరం ఈ వేదిక ద్వారా కలుసుకోవడం చాల సంతోషంగా ఉందని జర్నలిస్టు కొంకటి జితేందర్ తెలిపారు. తోటి విద్యార్థులతో ఆనందాన్ని గడుపడం సంతోషం. ఇకపై ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా నా తోటి మిత్రులను కలుసుకోవడం మరువలేని అనుభూతిని కలిగించిందని మెడికల్ రిప్రెసెంట్ బోడిగే చందు తెలిపారు. మాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలుసుకోవడం చాల ఆనందంగా ఉందని జూనియర్ లైన్మెన్ సతీష్ రెడ్డి తెలిపారు.


పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి



నవతెలంగాణ-చేర్యాల

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయుడు ఎం. ఐలయ్య కోరారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఐలయ్య ఆధ్వర్యంలో ఆదివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మన ఊరు మనబడి కార్యక్రమంలో తమ పాఠశాల ఎంపికై అన్ని వసతులతోపాటు ఈ విద్యా సంవత్సరం నుండి డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ యొక్క అవకాశాన్ని గ్రామంలోని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన వల్ల నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పల ప్రభాకర్,పీ. వెంకటేశ్వర్లు ,బి అశోక్. ఎండి. షకీల్ పాషా,ఎండి. రజియోద్దీన్, సీఆర్పీ జె.కనకరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సమ్మె



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జేఏసీ ఆదేశాల మేరకు సంపూర్ణంగా రేషన్ షాపుల బంద్ చేసి సమ్మెలో ఉన్నామని తెలంగాణ రాష్ట్ర నాయకులు రాధా శంకరయ్య, జిల్లా అధ్యక్షులు కూర ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగరి నాగరాజ్ లు తెలిపారు. సమ్మె పోస్టర్‌ను ఆదివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని మే 22న పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో రేషన్ డీలర్‌లు జరిపిన చర్చలో రేషన్ డీలర్లకు ఎలాంటి ప్రయోజనకరమైన హామీలు రానందుకు సంపూర్ణంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమ్మెబాటకు వెళ్లడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.30 వేలు చెల్లించాలన్నారు. పట్టణ ప్రాంతంలోని రేషన్ డీలర్లకు రూ.35 వేల నుండి రూ.40 వేలు చెల్లించాలన్నారు. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మొహమ్మద్ అంకుషవలీ, మౌనయ్య, పోగుల వీరేశం, అశోక్, మల్లేశం, అనుముల శివప్రసాద్, లింగారెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి , వినయ్ కుమార్, మధు, సంకేత్ రెడ్డి, చింత సందీప్, భాను ప్రకాష్, అనిత రెడ్డి, అంజలి, రజిత, ఐలయ్య, నరసయ్య, రమేష్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన వెంకటేశం గౌడ్

నవతెలంగాణ-జిన్నారం



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజ్‌గిరి అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఆయనతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ బృందం ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని మంత్రి ఆత్మీయంగా పలకరించి.. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మంత్రికి ఓ మొక్కను బహుకరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.7 లక్షల 24 వేల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపే దలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, బస్తీ ప్రజల కోసం ఆధునిక సౌకర్యాలతో కూడిన బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామని తెలిపారు దళారీల వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకే పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, గుమ్మడిదల వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్యాట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్



దేశవ్యాప్తంగా నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)లో జహీరాబాద్ పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మున్నూరు ప్రకాష్, శిరీష దంపతుల కుమారుడు గౌతమ్ ఉత్తమ ర్యాంక్ సాధించారు. అనంతరం జరిగిన మౌఖిక పరీక్షలోనూ ఉత్తీర్ణత పొందడంతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం కోల్కత్తా) ప్రవేశం పొందాడు. దీంతో ఆదివారం నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామ రవికి రణ్ వారి గృహానికి వెళ్లి విద్యార్థి గౌతమ్‌ను సన్మానించి మిఠాయి తినిపిం చి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నామ రవి కిరణ్ మాట్లాడుతూ.. ఉన్నత చదువులు విజయ వంతంగా పూర్తి చేసి జహీరాబాద్ ప్రాంతానికి సేవ చేయాలని, మన ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా విద్యార్థులకు ప్రోత్సహించాలని గౌతమ్‌కు విన్నవించారు. కుమారుడిని ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, నరేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

పేదింటి పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కొమ్ము శంకరయ్య, బాషమ్మ దంపతుల కూతురు అఖిల పెండ్లికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆదివారం గ్రామ బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా ఈ సాయాన్ని అందజేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పెరుగు లక్ష్మణ్, దేవాదాయ కమిటీ చైర్మెన్ యాదిరెడ్డి, వార్డు సభ్యులు రమణ, మాజీ సర్పంచ్ కొమ్ము కిష్టయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నె మహేష్ గౌడ్, కొమ్ము ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఏరువాక పౌర్ణమి వేడుకలను ప్రజలు, రైతులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పశువులను అం దంగా అలంకరించారు. ఆయా గ్రామా ల్లో ఎడ్లబండ్లను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. మండల పరిధి లోని డాకూర్ గ్రామంలో అక్సానిపల్లి పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కళాలి రమేష్ గౌడ్‌లు కొబ్బరికాయ కొట్టి ఎడ్ల ఊరేగింపు ప్రారంభిం చారు. సాయంత్రం ఎడ్ల ఊరేగింపును చూసేందుకు ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.



సదాశివపేట : ఏరువాక పూర్ణిమ పురష్కరించుకుని కంభాలపల్లి గ్రామం లోని రైతులు, యువకులు తమ పశువు లను ఊరి దగ్గర ఉన్న నందివాగులో శు భ్రంగా కడిగి, వివిధ రకాల రంగులు ఆభరణాలతో అలంకరించి, ఇంట్లో అందరూ కలిసి పూజలు చేసి, నైవే ద్యాలు పెట్టారు. సాయంత్రం ఎద్దుల బండ్లను సుందరంగా తయారు చేసుకుని ఊరి నడిబొడ్డున ఊరడమ్మ దేవాలయం నుంచి మొదలుకొని ఊరి పురవిధుల గుండా తిరుగుతూ వీరన్న గడ్డ వద్ద గల వీరభద్రేశ్వర స్వామి వారి దేవాలయం దగ్గర పూజలు చేసి తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమ ంలో సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, ఉపసర్పంచ్ సుభాష్, వార్డ్ మెంబర్లు సుశీల శివయ్య, అశోక్ గౌడ్, షఫీ, లక్ష్మీ సుభాష్, విజయలక్ష్మీ యాదయ్య, క్రిష్ణ, రిజ్వానా ఖలీల్, నాయ కులు మల్లేశం, అంజనేయులు, పరుశరాం, వినోద్, శ్రీశైలం పాల్గొన్నారు.



పుల్కల్ : ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రైతులు తమ కాడెద్దులను రకరకాల రంగులతో ముస్తాబు చేసి గ్రామాల్లోని వీధుల్లో ఉరేగించారు. అనంతరం దేవాలయ ంలో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో ట్రాక్టర్లను ముస్తాబు చేసి గ్రామ సమీపంలో ఉన్న పోచమ్మ దేవాలయం చుట్టూ భాజా భజంత్రీలతో నృత్యాలు చేస్తూ ఉరేగించారు.

మృతుడి కుటుంబానికి నీలం మధు సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామపం చాయతీ పరిధిలో గల రాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న సంకు నర్సింహులు ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరా జ్ ఆదివారం మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.స్థానిక నాయకులు కృష్ణ,దేవేందర్ ఎస్ఎంఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బడిబాట

నవతెలంగాణ-న్యాల్‌కల్



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో మండలంలోని న్యాల్కల్ పాఠశాల పరిధిలో గల హద్నూర్, మిర్జాపూర్ (బి), రేజింతల్ గ్రామాల్లో ఉపాధ్యాయులు ఆదివారం ఇంటింటికి వెళ్లి బడి బాట కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన ఉంట ుందని..కాబట్టి విద్యార్థులను చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో మీర్జాపూర్ (బి) జడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం క్రందప్ప, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, రాజు నాయక్, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, భాస్కర్, శ్రీనివాస్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉన్నారు.

పెద్దమ్మ గూడెంలో ఘనంగా ప్రతిష్టాపన ఉత్సవాలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఊరడమ్మా, గాలిపోచమ్మ, లింగమయ్య, బొడ్రాయి, నవగ్రహాలు, బోనాల జాతరలో భాగంగా రెండోరోజైన ఆదివారం ఊరేగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విగ్రహాల ఊరేగింపు ట్రాక్టర్లపై నిర్వహించడంతో స్థానికంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టారు. గ్రామంలో ఐదు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల్లో భాగంగానే ప్రతి ఇంటిలో పండగ వాతావరణం నెలకొంది.

నేటి విద్యుత్ విజయోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-జిన్నారం

పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు(సోమవారం) నిర్వహించ తలపెట్టిన విద్యుత్ విజయోత్సవ వేడుకలను విద్యుత్ వినియో గదారులందరూ హాజరై విజయవంతం చేయాలని జిన్నారం విద్యుత్ శాఖ అసిస్టె ంట్ ఇంజనీర్ రాజు విజ్ఞప్తి చేశారు. నేటి ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే జీఎం ఆర్ వేడుకలను ప్రారంభిస్తారన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, పారిశ్రామికవేత్తలు, రైతులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విజయోత్సవ వేడుకలకు సంబంధించి టీఎస్ఎస్పిడిసిఎల్ సంగారెడ్డి సర్కిల్ సూపరింటెండెంట్ మాధవరెడ్డి పేరిట ఆహ్వానాలు కూడా విద్యుత్ సిబ్బంది అందజేశారు.

రక్తదానం.. ప్రాణదానం



సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

- స్వచ్ఛందంగా పాల్గొన్న పోలీసు సిబ్బంది, యువకులు, ప్రజలు
- రక్తదానం చేసి.. ప్రాణ దాతలుగా నిలవండి : ఎస్పీ, ఎమ్మెల్యేలు















నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో పోలీసులే కాకుండా యువకులు, ప్రజలు పెద్దఎ త్తున స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేశారు. రక్తదానంతో ఇతరుల ప్రాణాల్ని కాపాడొచ్చని.. కాబట్టి ప్రతీ ఒక్కరూ సొంతంగా ముందుకొచ్చి రక్త దానం చేయాలని సంగారెడ్డి ఎస్పీ, ఎమ్మెల్యేలు, పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.

సంగారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళ్యాణ మండపంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ మాట్లాడుతూ.. సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, సంగారెడ్డి పట్టణ యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేశారన్నారు.52 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడు తుందన్నారు. కులమత భేదం లేని, గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టే రక్తానికి అంత ప్రాధాన్యత ఉందన్నారు. అటువంటి రక్తాన్ని దానం చేసి రక్త ప్రధాతలుగా నిలవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు సబ్ డివిజన్లలో మొత్తం 291 యూనిట్ల బ్లడ్‌ను సేకరించడం జరిగిందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి నందు సుమారు 300ల మంది రోగులకు పండ్ల పంపిణీ చేయనైనది. జిల్లా వ్యాప్తంగా నాలుగు సబ్ డివిజన్లలో మొత్తం 550 మంది రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలియజేస్తూ, సర్టిఫికెట్లను అందజే శారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.ఉషావిశ్వనాథ్, బి.రవీంద్రారెడ్డి డీఎస్పీ సంగారెడ్డి, డా. జ్యోతి, సంగారెడ్డి-టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సంగారెడ్డి-రూరల్ సిఐ శివలిం గం, డీసీఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌బి ఎస్ఐ యాదవరెడ్డి, ఆర్ఐలు కృష్ణ, డానియల్, రామరావ్, పోలీస్ సంఘం అధ్యక్షు దుర్గరెడ్డి, కోశాధికారి ఆసిఫ్, జిల్లా ప్రభుత్వ ఆసుప త్రిలోని బ్లడ్ బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పోలీసు శాఖలో తెచ్చిన సంస్కరణలు విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. ప్రధానంగా పోలీసు శాఖపై ప్రజలకు మంచి అభిప్రాయాన్ని కలిగించేందుకు ప్రారంభించిన ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలు పోలీసులతో స్నేహపూ ర్వక సంబంధాలు కొనసాగి ంచేందుకు వీలు ఏర్పడింద న్నారు. ఆధునాతన టెక్నాలజీని వినియోగించుకుని తెలంగాణ పోలీస్ దేశంలోని ప్రథమ స్థానంలో నిలిచింద న్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే హాక్ఐ, లాస్ట్ రిపోర్ట్స్, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వేదికల ద్వారా ఫిర్యాదు చేస్తూ పోలీసుల సేవలు పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో మారుమూల గ్రామంలో నేరం జరిగితే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తక్ష ణమే చర్యలు తీసుకునే వ్యవ స్థ ఏర్పడిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజ శారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భీమ్‌రెడ్డి, సీఐలు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణు కుమార్, వినా యక రెడ్డి, లాలు నాయక్, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ రెడ్డి, ఇస్నాపూర్ సర్పంచ్ బాలమణి శ్రీశైలం, ఎంపీటీసీ అంజిరెడ్డి, పోలీసు సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు మెరాజ్ ఖాన్, సందీప్, సునీల్‌రెడ్డి, రామకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 62 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేసినట్లయితే ఒక ప్రాణం కాపాడినవారు అవుతా రన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని అభినందించారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని, రాష్ట్ర పోలీసు శాఖ సమర్థవంతమైన సేవలను అందిస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట సీఐ నాగరాజు, జోగి పేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, జోగిపేట ఎస్సై సామ్య నాయక్, బీఆర్ఎస్ నాయకులు వీరేశం, తుపాకుల సునీల్, అనిల్ కుమార్, వెంకటేశం, రాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో, కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మె ల్యే మాణిక్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయం ఉండేదని.. కానీ నేడు స్వరాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ రావడంతో ఎవరైనా ధైర్యంగా వెళ్లి కంప్లైయింట్ ఇస్తున్నారన్నారు. ఏ మారుమూల గ్రామంలో నేరం జరిగినా.. పోలీస్ రాష్ట్ర కేంద్రానికి చేరేవిధంగా సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుతం ఉంద న్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమ ం కోసమే పోలీసులు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమ ంలో సీఐ తోట భూపతి, వెంకటేష్, శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు సుభాష్ గుప్తా, అల్లాడి నరసింహులు, మురళి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ విజయకుమార్ ,పిఏసిఎస్ చైర్మెన్‌లు, ఝరాసంఘం, కోహిర్, చిరాకుపల్లి, జహీరాబాద్ పస్తాపూర్ పోలీస్టేషన్‌ల ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : నారాయణఖేడ్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రారంభించినారు. అనంతరం రక్త దానం చేసిన వారిని సన్మా నించారు. అటు పిమ్మట ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వారికి పండ్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐలు రామకృష్ణరెడ్డి, రాజశేఖర్, ఎస్ఐ లు వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, నారాయణ, లక్ష్మణ్,దశరథ్, రాము లు, మున్సిపల్ చైర్మెన్ రుబీనా నజీబ్, మున్సిపల్ కౌన్సిలర్ మాజిద్, బీఆర్ఎస్ మున్సిపల్ మైనారిటీ అధ్యక్షులు గౌస్ చిస్తీ, డీఎస్పీ రైటర్ ప్రేమ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఝరాసంగం : జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో డీఎస్పీ రఘు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కంబాలపల్లి గ్రామానికి చెందిన యువ కులు, మేదపల్లి గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. పలువురు పోలీస్ శాఖ ఉన్నత అధికారులు అభినందించి అభినందన పత్రాల ను అందజేశారు. పోలీస్ ఉన్నతాధికారులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, యువకులు విజయ్ కుమార్ పాటిల్, సంతోష్, ంవి, రాజు, సాయి, శ్రీనివాస్,రఫీ, ఖలీల్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : జహీరాబాద్‌లోని వాసవి కళ్యాణమండపంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో న్యాల ల్ మండల డప్పూర్, రేజింతల్, మెటల్ కుంట, మల్గి, గంగ్వా ర్, గ్రామాల సర్పంచులు, యువకులు స్వచ్ఛందంగా ముంద కు వచ్చి రక్తదానం చేశారు. ఈ శిబిరంలో 25 మంది రక్తద ానం చేసినట్టు హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ చెప్పారు. ఈ శిబిరంలో జహీరాబాద్ డీఎస్పీ రఘు, రూరల్ సీఐ నోముల వెంకటేష్, సర్పంచ్లల ఫోరం మండల అధ్యక్షుడు రవికుమార్, పీటర్రాజు, రేజింతల్ కుతుబొద్దిన్ , మారుతి యాదవ్, శ్రీపతి, మల్లేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే





నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బల్కంచేల్కా తాండాకు చెందిన రూప్ల అనే రైతు కొద్ది రోజుల క్రితం మృతి చెందా డు. దీంతో అతనికి రైతుబీమా కింద మంజూరైన రూ.5లక్షల చెక్కును ఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో మృతుని భార్య బుజ్జి బాయ్‌కి ఆదివారం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తు న్నదన్నారు. రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంటుతో రైతులను ఆదుకోవడమే కాకుండా.. అనుకోకుండా రైతులు మరణిస్తే వారికి రూ.5లక్షల రైతుబీమాను అందజేసి.. బాధి త కుటుంబానికి అండగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్ర మంలో బాచేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, రాపర్తి సర్పం చ్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు మాజిద్, అభిషేక్ షేట్కార్, బల్కం చెల్క బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రూప్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ మైనార్టీ అధ్య క్షులు గౌస్ చిట్టీ, నాయకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

షాది ముబారక్ చెక్కు అందజేత...

మండల కేంద్రమైన నిజాంపేట్ గ్రామానికి చెందిన నసీమా బేగానికి షాది ముబారక్ ద్వారా మంజూరైన రూ.1,00,116 చెక్కును క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. పేదింటి తల్లిదండ్రులకు ఆడ పిల్లలు పెండ్లిళ్ల భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానలు తీసుకువచ్చా రన్నా రు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర్ చారి, వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1,48,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ పథకం కిందట లబ్ధిదారులకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ బృందం తో కలిసి ఆదివారం రూ.1,48,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఐదు మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో యావత్ భారతదేశం నేడు తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుం డడం ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప పరిపాలనకు నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతర ణ దశాబ్ది ఉత్సవ వేడుకలు కన్నుల పండుగలా జరుగుత ుండడం ఆనందంగా ఉందన్నారు. పటాన్చెరువు నియోజ కవర్గ ప్రజల సమగ్రమైన అభివృద్ధే తన ధ్యేయమన్నారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, స్థానిక ప్రజాప్రతిని ధులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్, సర్పంచులు ఆంజనేయులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

హుస్సేన్‌నగర్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని గొర్రెకల్ పరిధిలోని హుస్సేన్‌నగర్‌లో ఎస్డిఎఫ్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయన వెం ట బీఆర్ఎస్ నాయ కులు బసవరాజ్, సుభాష్‌గౌడ్, మహ మ్మద్ ఘని, నర్సింలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రైతులకు తప్పని పడిగాపులు

- లోడింగ్ వాహనాల్లేక ధాన్యం కొనుగోలులో జాప్యం
- వీవోఏలు లేక మరింత ఇబ్బందులు
- భయపెడుతున్న వాతావరణం
- వెంటనే కొనుగోలు చేయాలని రైతుల విజ్ఞప్తి




నవతెలంగాణ-గుమ్మడిదల

ఆరుగాలం కష్టపడి పంటలు పండించడం ఒకెత్తు అయితే.. పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం రైతులకు మరో ఎత్తు అవుతున్నది. వాహనాల కొరత, వీవోఏలు లేక ఇబ్బందులతో కేంద్రాల్లోనే ధాన్యం మూలుగుతున్నది. సెంటర్లకు ధాన్యాన్ని తరలించి రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికితోడు వాతా వరణంలో అకస్మాత్తుగా వస్తున్న మార్పులు వారిని మరింత భయానికి గురి చేస్తున్నాయి. ఇప్పటికే అకాల వర్షాలతో చాలా వరకు పంట నష్టపోయామని.. కేంద్రాల్లోనే రోజుల తరబడి ధాన్యం ఉంటే మరోమారు వర్షాలు వస్తే మా పరి స్థితి ఏంటని అన్నదాతలు వాపోతున్నారు. వెంటనే ధాన్యా న్ని కొనుగోలు చేయాలని పలుమార్లు నిరసనలు కూడా తెలిపారు. అయినప్పటికీ మండలంలో అనుకున్న స్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

మండలంలోని నల్లవల్లి, కొత్తపల్లి, కానుకుంట, వీరారెడ్డిపల్లి, గుమ్మడిదల, అన్నారం తదితర గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ.. వడ్లు కొనుగోలు చేయడంలో మాత్రం తీవ్ర జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోడింగ్ వాహనాలు లేక ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతున్నదని పలువురు చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి.. ప్రత్యేక చొరవ తీసుకొని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. రోజులు తరబడి ధాన్యాన్ని కాపాడడం కష్టంగా ఉన్నదని.. దానికితోడు అకాల వర్షాలకు ధాన్యం కండ్ల ముందే తడుస్తున్నదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొనుగోలు చేసిన రైతులకు డబ్బులు అకౌంట్లో జమ చేయడం ఆలస్యమవుతున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు అకౌంట్లో డబ్బులు చేయాని కోరారు. హమాలీ రూపంలో క్వింటాల్ బస్తాకు సుమారు రూ.40 నుండి 50 చొప్పున వసూలు చేస్తున్నారని.. క్వింటాల్ వడ్లకు 8 కేజీల బడ్లు అదనంగా తీసుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసి రైతులకు తగు న్యాయం చేయాలని రైతులు కోరారు.

ధాన్యం కొనుగోలులో విఫలం



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ.. ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. కొను గోలు కేంద్రాల వద్ద రైతులు ఎండ లకు ఎండుతూ.. వాన లకు తడుస్తూ తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతు న్నప్పటికీ.. వాహనాలు లేవనే సాకుతో కొనుగోలు చేయకపోవడం దుర్మార్గం. వెంటనే మండల వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకొని ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

-పుట్ట నర్సింగరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

ప్రయివేటు విందులో పాల్గొన్న పలువురు రాజకీయ ప్రముఖులు

నవతెలంగాణ-నిజాంపేట




మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, అంజనీ దంపతుల కూతురు శారీ ఫంక్షన్ విందుకు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంట రెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లాబీసీ సెల్ అధ్యక్షుడు రామచంద్ర గౌడ్, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, జీడి చిన్న అంజా గౌడ్, కాకి రాజయ్య, అందే స్వామి , బొమ్మెన మల్లేశం, బీఆర్ ఎస్ నాయకులు నిజాంపేట మండల జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు జాన్సింగాపూర్ రాములు, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, నీలం తిరుపతి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, సూర రాములు, బూరుగుపల్లి తిరుమలయ్య, మిర్దొడ్డి బాబు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్

సోమవారం 05 జూన్ 2023



అందోల్-జోగిపేట చెరువు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట పట్టణంలోని పెద్దచెరువు వద్ద రూ.2.55 కోట్లతో జరుగుతున్న సుందరికరణ పనులను అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం సాయంత్రం మున్సిపల్ ఇంచార్జ్ ఏ ఈ వితోబాతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొరం పనులను రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. వాకింగ్ ట్రాక్, మురికి కాలువ నిర్మాణాలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కెసిఆర్ సహకారంతో చెరువు అభివృద్ధి సుందరికరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరో సిద్ధిపేట చెరువును తలపించేలా అభివృద్ధి జరగబోతోందన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ నారాయణ, కాంట్రాక్టర్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకు లు వెంకటేశం, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని ఎనర్జీపూర్ గ్రామంలో గల బాధిత కుటుంబాలను దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాజీపూర్ గ్రామానికి చెందిన వెంకని మధు అకాల మరణం బాధాకరమని ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. మధు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్రం, నీల తిరుపతి, వార్డు సభ్యులు బాల పోచయ్య, కర్రోని యాదగిరి, హరికృష్ణ గౌడ్, రవి, రాచకొండ రవి, స్వామి, తాళ్లపల్లి అరవింద్, అమ్మని యాదయ్య తదితరు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ విజయోత్సవం

- మెదక్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి హరీశ్‌రావు
- పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-మెదక్‌రూరల్

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించు విద్యుత్ విజయోత్సవం కార్యక్రమంతో పాటు సురక్షా దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు టి.హరీశ్ రావు పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాలను మెదక్‌లోని సాయి బాలాజీ గార్డెన్‌లో, నర్సాపూర్‌లోని సాయి కృష్ణ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వినియోగదారులు, విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. సభలో నాటి కరెంటు కోతల దుస్థితి తెలంగాణ వచ్చిన తరువాత వెలుగు జిలుగులు రాష్ట్రంగా మారిన పరిస్థితిని, విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి, గుణాత్మక మార్పులను వివరించడంతో పాటు సాధించిన విజయాలపై ప్రచురించిన కరపత్రాలు, పుస్తకాలు పంపిణి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అన్ని విద్యుత్ సబ్ స్టేషన్లను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ప్రతి గ్రామంలో ఆకర్షణీయమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అలాగే గ్రామంల్లో ఇచ్చిన విద్యుత్ కనెక్షన్లు, నేడు ఇచ్చిన కనెక్షన్లు, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు, రైతులకు జరుగుచున్న మేలుతో పాటు వివిధ వృత్తులకు ఇస్తున్న ఉచిత విద్యుత్, పవర్ హాలీ డే లేకుండా పరిశ్రమలు, వ్యాపార రంగాలకు నిరంతరాయంగా అందిస్తున్న విద్యుత్ పై చర్చ జరిగేలా చూడాలన్నారు.

సురక్షా దినోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం 5.00 గంటలకు స్థానిక రాందాస్ చౌరస్తా నుంచి వైస్రాయ్ గార్డెన్ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో బైకులు, కార్లు తదితర వాహనాలతో ర్యాలీ నిర్వహింపబడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పోలిసు సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో వైస్రాయ్ గార్డెన్‌లో ఏర్పాటు చేయు సభలో మంత్రి పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషి, ఫ్రెండ్లీ పోలీస్ (స్నేహపూర్వక విధానాన్ని) సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు చేస్తున్న కృషిని వివరిస్తారన్నారు. అంతేగాక పాస్ పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిన విషయాన్ని, షీ టీమ్స్ ద్వారా మహిళలకు కల్పిస్తున్న రక్షణ, భరోసా విషయాలను అవగతం చేస్తారన్నారు. ఇట్టి కార్యకమాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి భాగస్వామ్యంతో విజయవంతం చేయవలసినదిగా కలెక్టర్ కోరారు.



ఈదురు గాలులకు విరిగిన స్తంభాలు

గుజిరీతాండాలో పిడుగు పడి గడ్డివాము దగ్ధం

రహీంగూడ తాండాలో ఎగిరిపోయిన ఇంటిరేకులు

నవతెలంగాణ-చిలిపిచెడు

మండల పరిధిలో ఆదివారం ఈదురుగాలులు, పిడుగులు బీభత్సం సృష్టించాయి. ఈ ఈదురు గాలులకు స్తంభాలు నేలకొరిగాయి. గుజిరీతాండాలో పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధం అయింది. రహీంగూడా తాండాలో ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



కన్యకా పరమేశ్వరి గుడిలో పూజలు చేసిన

నవతెలంగాణ- చేగుంట

చేగుంట పట్టణం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ద్వారా ఆశీర్వాదం పొందారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవతను కోరుకుంటున్నాను అని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తుడుపునూరి నగేష్, నాగభూషణం, అయితే పరంజ్యోతి, ఎంపీటీసీ అయితే వెంకటలక్ష్మి రఘురాములు, విజయ పాల్ రెడ్డి, ఆగం, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, మోహన్ నాయక్, శీను, మద్దూరి రాజు, సాయి, మహిళా అధ్యక్షురాలు కురుమ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కాజీపేటలో గాలివాన బీభత్సం

విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్

ధ్వంసమైన ఇండ్లు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని కాజీపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో పాటు వడగళ్ల వాన రావడంతో 40 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రేకుల షెడ్లు ధ్వంసమయ్యాయి. 100కేవి ట్రాన్స్ఫార్మర్ విరిగిపడింది. 40 ఎల్ టి మరియు 11 కేవి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. నాలుగు రేకుల షెడ్లు, నాలుగు స్లాబ్ ఇండ్లు ధ్వంసమయ్యాయి. వీటితోపాటు 20 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. విపరీతమైన గాలి వడగండ్ల వాన రావడంతో గ్రామస్తులు భయాందోళనకు లోనయ్యారు. వడగండ్ల వానకు ఇండ్లు నష్టపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్పంచ్ హేమలత మదన్మోహన్ ప్రభుత్వాన్ని కోరారు.

ముదిరాజులు మెదక్‌కు తరలి రావాలి

- జిల్లా కేంద్రంలో 2 ఎకరాల విస్తీర్ణంలో ముదిరాజ్ సంఘం భవనం
- నేడు భూమి పూజ చేయనున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ తదితరులు

నవతెలంగాణ-చిలిపిచేడ్

మెదక్ జిల్లా కేంద్రంలో 2 ఎకరాల విస్తీర్ణంలో ముదిరాజ్ భవనానికి మంత్రి హరీశ్‌రావు నేడు(సోమవారం) భూమి పూజ చేయనున్నారు. కాబట్టి ముదిరాజ్‌లందరూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ఆదివారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు ప్యాట స్వామి, మండల అధ్యక్షులు కొండి నాగభూషణం ముదిరాజ్, శివంపేట మండల అధ్యక్షులు పిల్లి ఏస్వాములు, చిలిపిచేడ్ ముదిరాజ్ మండల అధ్యక్షుడు యాదగిరి ముదిరాజ్, దశరథ ముదిరాజ్, జి వెంకటేశ ముదిరాజ్, లడ్డు ముదిరాజ్, వేణుగోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : తెలంగాణ ముదిరాజ్ మహాసభ విజయవంతం చేయడానికి అందులో భాగంగానే భవన భూమి పూజ మహోత్సవ కార్యక్రమానికి పెద్ద తరలిరావాలని ఆదివారం మండల కేంద్రంలో ముదిరాజుల జిల్లా అధ్యక్షులు స్వామి



ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న కులం ముదిరాజ్ అనే విషయాన్ని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అయితే జనాభాలో ఎంత అధికంగా ఉన్నారో.. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరా స్యతలోనూ అంతే అధికంగా ఉన్నామన్నారు. అయితే ముదిరాజ్‌ల సంక్షేమ కోసం నేడు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా.. బండ ప్రకాష్ ఆధ్వర్యంలో చేపట్టినున్న ముదిరాజ్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముదిరా జ్‌లు హాజరు కావాలన్నారు. మొట్టమొద టిసారిగా ముదిరాజుల మహాసభ కార్యక్రమం ఉంటుందని.. ఆ సభలోపాల్గొన్నారు.

హవేలిఘనపూర్ : నేడు మెదక్ పట్టణంలో గల ముదిరాజ్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమం, ముదిరా జ్ మహాసభ బహిరంగ సభను విజయవంతం చేయాలని హవేలీ ఘనాపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకల





సాయిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చింతల నరసింహులు, ముదిరాజ్ మహాసభ యువత రాష్ట్ర అధ్యక్షులు అల్లుడు జగన్, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, కౌన్సిలర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నర్సాపూర్

పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో విద్యార్థులంతా ఒకచోట కలిసి గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 1994-95 ఎస్ఎస్‌సిలో చదువుకున్న విద్యార్థులు నర్సాపూర్ పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జైశీల, సులోచన, ధన్‌సింగ్, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇక్కడ చదివి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి వారి కష్టసుఖాలను పంచుకోవడం ఎంతో సంతోషం అన్నారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులతో వచ్చి ఉపాధ్యాయులకు పరిచయం చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

ఛలో లింగాయత్ ర్యాలీకి తరలిన రేగోడు వీరశైవ లింగాయత్ లు

నవతెలంగాణ-రేగోడు

వీరశైవ లింగాయత్తుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన లింగాయత్ ర్యాలీకి రేగోడు వీరశైల లింగాయతులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప, పెద్దిరప్ప సంగప్ప, కొలిశెల్మా చంద్రశేఖర్, అనుమంతు, చంద్రమోహన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు..

ఎంపీ బ్రీజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-మెదక్‌రూరల్

మహిళా క్రీడాకారులపై లైంగిక దాడులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం మంబోజిపల్లి చౌరస్తా వద్ద బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ.. భారతదేశానికి ఎన్నో స్వర్ణ పతకాలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్ల పైన లైంగిక దాడులు జరిగాయని ఫిర్యాదు చేసినప్పటికీ.. ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడంతో దాదాపు 45 రోజుల నుండి రెజ్లర్లు పోరాడుతున్నారన్నారు. అయినప్పటికీ ఇప్పటి వరకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయమై బీజేపీ ప్రభుత్వం గానీ, బీజేపీ మంత్రిగానీ ఎక్కడా మాట్లాడటం లేదన్నారు.దేశానికి ఎన్నో స్వర్ణ పతకాలు తెచ్చిన మహిళా క్రీడాకారులకు బిజెపి ప్రభుత్వం



వారికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. వెంటనే బ్రిజ్ భూషన్‌ను ఎంపీ పదవి నుండి తప్పించి, అరెస్టు చేయాలన్నారు. లేని యెడల దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు జగన్, సహాయ కార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విద్యా విధానం కోసం ఉద్యమిద్దాం

నవతెలంగాణ-మెదక్‌రూరల్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానంతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని.. కాబట్టి ప్రత్యామ్నాయ విద్యా విధానం కోసం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మంభోజిపల్లి గీత హైస్కూల్లో వైజ్ఞానిక శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన విద్యా విధానం2020 అనేది 10+2 కాకుండా 5+3+3+4 చేయడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ విధానం ద్వారా పాఠశాల సమయంలోనే వివిధ కోర్సులు, సాఫ్ట్వేర్ కోర్సులు నేర్పించడం వల్ల విద్యార్థుల పైన చాలా ఒత్తిడి పెరుగుతుందన్నారు. చిన్నతనంలో పాఠశాల పాఠాలు నేర్పించడం కాకుండా ఆ విద్యార్థులకు అర్థం కాని కోర్సును నేర్పించడం వల్ల విద్యార్థులు స్కూల్ మానేసి.. చదువుకు దూరమయ్యే దుస్థితి వస్తుందన్నారు. స్కూల్ సమయంలో కోర్సులు నేర్పించి వెంటనే వాళ్లను కార్మికులుగా తయారు చేయడమే ఈ నూతన విధానం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులను



అజ్ఞానులుగాచేసి అన్యాయాన్ని ఎదిరించకుండా ఉండే దిశగా ఈ విద్యా విధానం ఉన్నదన్నారు. అలాగే డిగ్రీ విషయంలో కూడా ఒక సంవత్సరం చేసినా.. రెండో సంవత్సరం చదివిన వారికి డిగ్రీ ఇస్తాననడం విద్యార్థులను చదువుకు దూరం చేసి పక్కదారి పట్టించడమే అన్నారు. ఈ నూతన విద్యా విధానం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగే అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.



చెరువులో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంపేట

ఒంటిరాగా జీవిస్తున్న ఓ వృద్ధురాలు.. జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుంట గ్రామానికి చెందిన బక్కోళ్ల పోచవ్వ (70) భర్త కొద్ది రోజుల క్రితమే మృతి చెందాడు. దీంతో అప్పటి నుంచి ఆమె ఒంటరిగా జీవిస్తున్నది. దీంతో జీవితం పై విరక్తి చెందిన ఆమె ఆదివారం స్థానిక నారాయణ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు మృతురాలి మరిది కొడుకు బక్కోళ్ల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఝరాసంగం తహసీల్దార్ శ్రీనివాస్‌కు పదోన్నతి



నవతెలంగాణ-ఝరాసంగం

రాష్ట్రవ్యాప్తంగా 19 మంది తహసీల్దార్లకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. వారికి డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు ఇచ్చింది. ఈ మేరకు ఆదివారం రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఝరాసంగం తాసిల్దారుగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్ రావుకు ఆర్డీవో (డిప్యూటీ కలెక్టర్)గా పదోన్నతి లభించింది. ఆయన గతంలో మహేశ్వరంలో సంగారెడ్డి జిల్లాలో కంగ్టి పనిచేశారు. గత 6 నెలల క్రితమే కంగ్టి నుండి బదిలీపై ఝరాసంగం వచ్చారు. ఆరు నెలలోపే మండలంపై చెరగని ముద్ర వేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయనకు పదోన్నతి లభించడంపై మండల ప్రజలు, అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

కొనుగోళ్లలో జాప్యం

- సంచుల్లో నింపినప్పటికీ వాహనాల్లేక సెంటర్లలోనే..
- అకాల వర్షానికి తడిసిన ధాన్యం



నవతెలంగాణ-చిలిపిఛెడ్

రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని సభా వేదికల పైన నాయ కులు చెబుతూ పబ్బం గడుపుతున్నారే తప్పా.. రైతులను పట్టించు కున్న నాథుడే కరువవుతున్నాడు. ఆరుగాలం శ్రమించి రక్తాన్ని చెమటగా మార్చి పండించిన పంటను కొనుగోలు చేయకుండా నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లో జాప్యం చేస్తున్నారని చిలిపిఛెడ్ గ్రామానికి చెందిన రైతు పల్వట్ల కిష్టయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు చెందిన సుమారు 1300 బస్తాలు కొనుగోలు కేంద్రం వద్ద ఆరబెట్టి సంచులు నింపి తరలించేందుకు సిద్ధంగా ఉంచినప్పటికీ.. లారీలు పంపించకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం నేడు కురిసిన వర్షానికి తడిసిపోయిందని విచారణ వ్యక్తం చేశాడు. ఈ విషయాన్ని స్థానిక తహశీల్దార్, సిబ్బందికి తెలియచేసిన సరైన స్పందన లేదని ఇదేం కేంద్రాల తీరని ఆయన ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయమై స్పందించి తక్షణమే లారీలను పంపించి మండల పరిధిలో తన వడ్లనే కాకుండా అందరి వడ్లను తరలించి రైతులు నష్టాలపాలు కాకుండా చూడాలని కోరారు. చివరి గింజల వరకు కొంటామని అధికారులు నాయకులు మాయ మాటలు చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల కష్టాలను తీర్చలేని చైర్మెన్లు ఉండి దండగని.. ఆ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి బీజేపీ అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కోర్టు ఎదురుగా బీజేపీ అసెంబ్లీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది పట్లల్ల వీరారెడ్డి, బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు దేశ్పాండే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు అందరూ కలిసి మెలిసి పార్టీ ఇచ్చే కార్యక్రమాలు విజయవంతం చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైల్వే ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, బూత్ అధ్యక్షులు మండల పట్టణ జిల్లా సీనియర్ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పన్యాల ప్రభాకర్, విట్టల్ గౌడ్, నాగరాజ్, మాణిక్ రావు కసినివసు, అంబదాస్ అరవింద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగం పరిమితం చేయాలి

- ఎంత ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తే.. అంత ఎక్కువ సహజ వనరుల వాడకం
- ప్రకృతి సంరక్షణకు కరెంటును ఆదా చేయాలి
- విద్యుత్ వినియోగంపై ప్రత్యేక కథనం

నవతెలంగాణ-కొండాపూర్

విద్యుత్ అనేది సైన్స్‌లో గొప్ప అద్భుతం. విద్యుత్తు పుట్టుక ప్రపంచంలోని దాదాపు అన్ని ముఖ్యమైన సాంకేతిక పురోగతికి దారి తీసింది. విద్యుత్తు అనేది సహజ వనరులను ఉపయోగించి ఉత్పత్తి చేయబడిన ఒక రసాయన శక్తి. మనం ఎంత ఎక్కువ విద్యుత్ వినియోగిస్తామో, సహజ వనరులు అంత ఎక్కువగా వినియోగించబడతాయి. సహజ వనరులను ఆదా చేయడానికి, విద్యుత్ వినియోగాన్ని పరివితం చేయాలి. విద్యుత్ తరాల మనుగడకు విద్యుత్తును సమర్థవంతంగా ఉపయో గించడం చాలా ముఖ్యం. విద్యుత్‌ను ఆదా చేయడానికి వివిధ మార్గాల్లో అదనపు రన్నింగ్ ఎలక్ట్రికల్ ఉపకరణాలను ఆఫ్ చేయడం ఒక పద్ధతి. గృహాలు, సంస్థలలో తప్పనిసరిగా అవసరమైన విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే.. కరెంటు లేని ప్రాంతాల్లో కూడా వెలుగు జిలుగులు



తీసుకురావడమే గాక ప్రకృతి కూడా సంరక్షించబడుతుంది.

రోజు రోజుకీ పెరుగుతున్న ఎలక్ట్రికల్ వస్తువుల వినియోగంతో నెలాఖారురికి విద్యుత్ బిల్లు కూడా భారీగానే వస్తుంది. అయితే కొన్ని సార్లు మనం తెలిసి కూడా నిర్లక్ష్యంతో ఏమి జరుగుతుందిలే అని భావిస్తూ చేసే పనుల వలన కూడా విద్యుత్ బిల్లులు భారీగా వడ్డించే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా లాప్‌టాప్, సెల్ ఛార్జర్, వాషింగ్ మెషీన్స్, టీవీలు వంటి వాటిని ఉపయోగించి మనకు తెలియకుండా చేసే చిన్న పొరపాట్లతో మొత్తం విద్యుత్ బిల్లుల్లో మినిమమ్ 1 శాతం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ మంది టీవీ చుసిన అనంతరం రిమోట్‌తో ఆఫ్ చేసి.. స్విచ్ ఆఫ్ చేయకుండా ఇతరపనులను చూసుకుంటారు. అయితే ఇలా స్విచ్ ఆఫ్ చేయకపోవడంతో టి.వి రోజుకు 24 వాట్ల పవర్‌ను తీసుకుంటుంది. రోజుకు ఇది తక్కువే అనిపించినా.. అలా రోజుల తరబడి లెక్కిస్తే ఎక్కువే కదా. ప్రస్తుతం సెల్ ఫోన్ల ఛార్జింగ్ విషయంలో ఎక్కువమంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫోన్ ఛార్జింగ్ పెట్టనప్పటికీ చాలా మంది స్విచ్ ఆన్ చేసే ఉంచుతారు. దీంతో ఆ ఛార్జర్ సగటున రోజుకు 1.3 వాట్ల పవర్‌ను తీసుకుంటుంది. అంతేకాదు అలా సాకెట్‌కు ఛార్జర్ ఉంచితే.. పాడైపోయే అవకాశమూ లేకపోలేదు. ఒకొక్కసారి పేలిపోయే అవకాశం కూడా ఉంటుంది. కనుక ఛార్జింగ్ పెట్టుకున్న తర్వాత సాకెట్ నుంచి ఛార్జర్‌ను తీసివేయడం మంచిది. ఇక ఇంటర్నెట్‌ను ఉపయోగించిన అనంతరం వైఫై మోడెమ్ స్విచ్ ఆఫ్ చేయాలి. ఇక మైక్రో ఓవెన్స్ తక్కువమంది ఇంట్లో ఉన్నా.. చాలా మంది వీటిని ఉపయోగించిన అనంతరం స్విచ్ ఆఫ్ చేసి.. అన్‌ప్లగ్ చేయకుండా వదిలేస్తారు. అయితే మైక్రో ఓవెన్స్, ఓవెన్స్‌లు ఒకరోజులో 108 వాట్ల పవర్‌ను తీసుకుంటాయి కనుక అన్‌ప్లగ్ చేయడం మంచిది. అంతేకాదు మనం రెగ్యులర్‌గా ఉపయోగించే ఎలక్ట్రికల్ వస్తువులైన డ్రైయర్స్, మిక్సర్‌లు, గ్రైండర్‌లు, రైస్ కుక్కర్లు, టేబుల్ ఫ్యాన్‌లు, బ్లూటూత్ స్పీకర్‌లు ఆఫ్ చేయడం ముఖ్యంగా అన్‌ప్లగ్ చేయడం మంచిది. అంతేకాదు ల్యాప్‌టాప్‌లను సిచ్ఛాఫ్ చేసి అన్‌ప్లగ్ చేయడంతో విద్యుత్ బిల్లు ఆదా అవ్వడమే కాదు.. ఎలక్ట్రికల్ వస్తువులు త్వరగా పాడైపోకుండా ఉంటాయి.



ఘనంగా బీఎస్పీ అందోల్ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

అందోలులోని స్థానిక లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో బీఎస్పీ అందోల్ నియోజకవర్గం ఇన్చార్జి ముప్పారం ప్రకాష్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన్ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ముప్పారం పద్మారావు, కృష్ణ, నియోజకవర్గం ఆత్మగౌరవ కమిటీ అధ్యక్షులు వీరభద్రరావు, సభ్యులు ప్రవీణ్, ఆయా దళిత సంఘాల నాయకులు సంజీవయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం మాదే

నవతెలంగాణ- గజ్వేల్



సాధారణ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేనిని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బబ్బురి రజిత గౌడ్ అన్నారు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల అభివృద్ధి చెందని ఆమె పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలే తిరిగి తెలంగాణ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గజ్వేల్ నుండే పోటీ చేస్తారని ఆమె తెలిపారు. మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. మహిళల పేరిట అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో ప్రతి ఇంటిలో ఏదో ఒక పథకం తెలంగాణ ప్రభుత్వం అందించిందని ఆమె తెలిపారు. షాది ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, రైతు బీమా, రైతు బంధువు, కెసిఆర్ కిట్టు, తదితర సంక్షేమ పథకాలు పేదలకు వరంగా మారినట్లు ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా సీఎం సహా నిధి పథకం ఎంతో మంది పేదలకు ఆదుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

సేవా భావంతో మెలగాలి

నవతెలంగాణ జగదేవపూర్



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సురక్షా దివస్ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని, నేరాల ప్రవృత్తి తగ్గించడంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. పోలీసులకు సీసీటీవి నేరాల నియంత్రణ లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యత గా ఉండాలని తెలిపారు. వృద్ధుల పట్ల సేవా భావం తో మెలగాలని తెలిపారు. వివిధ సమాజ భద్రత కు సంభందించిన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్,మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్ ఎంపిటిసిలు, సర్పంచ్లు, ఇతర నాయకులు, యువకులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్



















నవతెలంగాణ-దుబ్బాక

లా అండ్ ఆర్డర్ బాగుంటేనే రాష్ట్రంలో వ్యాపార అవకాశాలు వృద్ధి చెందుతాయని సీఎం కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి దేశంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్ నగరంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను నిర్మించారని, రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ కొనసాగుతోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. దుబ్బాకలో లా అండ్ ఆర్డర్ మంచిగా పని చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. గతంలో పోలీసు శాఖలో మహిళలే లేరని, తెలంగాణ వచ్చాకే హోంగార్డు స్థాయి నుంచి ఎస్ఐ,సీఐ,ఆపై ఉన్నత స్థానాల్లోనూ మహిళలకు అవకాశం కల్పించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వందేనన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం దుబ్బాక పురపాలక కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో "సురక్ష దినోత్సవం- ఓపెన్ హౌస్" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ హాజరై మాట్లాడారు.సమైక్య పాలనలో పోలీసు శాఖలో నిధుల కొరత,సిబ్బందికి జీతభత్యాలు తక్కువగా ఉండేవని గుర్తు చేశారు. సీఐ మున్నూరు కృష్ణ మాట్లాడుతూ,ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాకే దేశంలో ఎక్కడా లేనివిధంగా పోలీస్ స్టేషన్ లకు రూ.25 వేల నుంచి రూ.75 వేల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు.ఫ్రెండ్లీ, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.గతంతో పోలిస్తే పాస్ పోర్ట్ అప్లై చేసిన వారంలోపే ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం పోలీసులు వినియోగిస్తున్న పలు రకాల ఆయుధాలను, వాటి వినియోగం గురించి ప్రజలకు వివరించారు.ఎస్ఐ బత్తుల మహేందం పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరుదొడ్డి : ప్రజలకు మరింత పోలీస్ సేవలను చేరువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ సాయిలు, ఎస్సై శ్రీధర్ గౌడ్ అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎస్సై శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో పోలీస్ స్టేషన్కు రావడానికి ప్రజలు భయపడేవారని నేడు న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో పోలీస్ స్టేషన్కు నిర్భయంగా బాధితులు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలతో మమేకం కావడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా నేరం జరిగితే వెంటనే నేరస్తులను గుర్తించేందుకు టెక్నాలజీ తో పాటు పోలీస్ వ్యవస్థ దృఢంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అన్యాయం జరిగిన వారి పక్షాన పోలీసులు ఉంటారని భావన ప్రజల్లో కలిగిందన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీం లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి మహిళలకు అండగా నిలిచిందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసు వ్యవస్థ చేసిన కృషి తో ఎవరైనా నేరాలు చేస్తే వెంటనే దుండగులను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు లింగం, అంజిరెడ్డి, ఎంపీటీసీ నర్సింలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: రాష్ట్ర ఆవిర్భావంతో పోలీసు వ్యవస్థ అద్భుతమైన ఫలితాలు సాధించిందని తొగుట సిఐ బి.కమలాకర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవ తరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ బి.కమలాకర్,ఎస్సై బి.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల కోసం మరింత అనువుగా పెట్రోలింగ్ చేసేందుకు సౌకర్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక ఇన్నోవా, బొలెరో, మూడు బ్లూ కోట్ వాహనాలని ప్రభుత్వం అందించిందన్నారు. ప్రజల్లో డయల్ 100 ఎంత ప్రాముఖ్యత ఉందొ తెలి సిందన్నారు. 2018, 2020 సంవత్సరాలలో పోలీసు రిక్రూ మెంట్ ద్వారా అనేక మంది యువకులకు పోలీసు ఉద్యోగాలు కల్పించిందన్నారు.మహిళల కోసం పోలీసు వ్యవస్థలో 33% రిజర్వేషన్ అమలు చేసి, మహిళల రక్షణ కోసము తెలంగాణ ప్రభుత్వము పోలీస్ డిపార్ట్మెంట్ వారిచే షీ టీమ్స్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ట్రాఫిక్ పోలీ సుల కొరకు పొల్యూషన్ అలవెన్సెస్ 30 % అమ లు,హోంగార్డ్స్ జీతాలు పెంచడం, సులభ తరంగా పాస్ పోర్ట్ పొందేలా కృషి చేయడం సంతోషకరం అన్నారు.రాష్ట్రంలో ఎన్నో కొత్త పోలీస్ స్టేష న్లు నిర్మాణం చేసి ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా గంజా యి,పేకాట తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాల మీద ప్రత్యేక దృష్టి సారించింద న్నారు. మహిళల కొరకు భరోసా స్నేహిత వంటి సంస్థలు ద్వారా కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం శుభా సూచకమన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో సీసీ కెమెరాలకు హైదరాబా ద్ నగరంలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి నిరం తరము నిఘా నీడలో ఉండేలా చేసిందన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి- శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దిపేట డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్ మాట్లాడుతూ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు, యువతకు, విద్యార్థులకు పోలీస్ శాఖ వారు వినియోగించే వివిధ రకాల ఆయుదాల పనితీరు, పోలీస్ జాగిలాలు చేసే పని గురించి అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని, ప్రజలకు పోలీసులు వినియోగించే ఆయుధాలపై అవగాహన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై యూ. భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, సతీష్,యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల భాగంగా ఆదివారం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఎల్. రాజుగౌడ్ అధ్యక్షతన మండల ప్రజా ప్రతినిధుల సమక్షంలో సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతిభద్రతల కోసం వినూత్నమైన అనేక కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. ఎక్కడైనా సంఘటన జరిగిన స్థలానికి చేరుకోవడం కోసం వాహనాలను సమకూర్చారని తెలిపారు. మహిళల కోసం షీటీంలను ఏర్పాటు వారి రక్షణ కోసం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేముల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, నంగునూరు సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఏఎస్సై కిషన్ పవర్, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ స్టేషన్లో సురక్ష దినోత్సవాన్ని సిద్దిపేట కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో సురక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ఎస్ఐ చైతన్య కుమారుడు మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలను తెలంగాణ పోలీస్ శాఖ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతి పోలీస్



స్టేషన్ కు రెండు దిచక్రవాహనాలు, రెండు పెద్ద వాహనాలను ప్రజల సేవకు అందించడం జరిగిందన్నారు. అదే మాదిరిగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ తో, ద్వారా గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావడం సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలను ఎలాంటి సమస్య లేకుండా పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులు గ్రామాలలో ఒకప్పుడు తిరగడానికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే వాహనాలను ఏర్పాటు చేసినప్పటికీ పోలీసులు గ్రామాలకు వెళ్లి సంఘటనకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించడం జరుగుతుందని వారు తెలిపారు. గతంలో గ్రామంలో వివరణ పెద్ద మనుషులు చెప్తే వారి మాటలు పట్టుకొని అమాయక ప్రజలపై కేసులు నమోదు చేసే వారన్నారు. రాష్ట్ర వచ్చిన తర్వాత ఆ సమస్య కొంత తప్పిందన్నారు. గ్రామాలలో బాణావతి బాల్య వివాహాలు, విద్యపై ప్రత్యేకమైన సమావేశం నిర్వహించి యువతను చైతన్య పరచాలని ప్రజాప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ రహీముద్దీన్ సర్పంచులు చిత్తారి గౌడ్, యాదగిరి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ రమేష్, నాగరాజు, ఎంపీటీసీలు జోడ నవీన్ కుమార్ ,వీరమ్మ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు పబ్బ అశోక్ గుప్తా ,నాయకులు జనార్దన్ రెడ్డి ,కుమ్మరి నర్సింలు, కుమార్ కనకరాజు పాల్గొన్నారు

నవతెలంగాణ కొండపాక: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు సురక్ష దివస్ వేడుకలు ఆదివారం సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి పోలిస్ స్టేషన్ లో ఎస్ ఐ పుష్ప రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖకు ప్రభుత్వం నుంచి మంది ఆదరణ లభిస్తోంది. దీంతో మంచి ఫలితాలు సాధించడం జరుగుతోంది. ఇవాళ తెలంగాణ పోలీసు దేశంలోనే గొప్ప పోలీసు వ్యవస్థగా రూపొందింది. అధునాతన వాహనాలు, సిగ్నలింగ్ వ్యవస్థ మన దగ్గర ఉంది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాధితులు భయపడకుండా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, బాధితులను పోలీస్ అధికారులు దుసురుగా ప్రవర్తించకుండా మర్యాదపూర్వకంగా వారు ఇచ్చే ఫిర్యాదును స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ఎక్కడ నేరం జరిగినా వెంటనే ఆ స్థలానికి చేరుకొని నేరాలను ఛేదించడం జరుగుతుందన్నారు.

నవతెలంగాణ రాయపోల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ వ్యవస్థలో ఎన్నో అభివృద్ధి మార్పులు చోటుచేసుకున్నాయని దేశంలోనే ఆదర్శవంతమైన పోలీసు వ్యవస్థను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా 2 జూన్ 2014 న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థలో ఏర్పడిన మార్పులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన పోలీసు వ్యవస్థను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో, ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీస్ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి పోలీస్ శాఖ పాత్ర ఎంతో చులకమన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థతో ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు మార్పులు తీసుకొచ్చి ప్రయాణికులకు రక్షణ కల్పిస్తున్నాం. కనువిప్పు కార్యక్రమం ద్వారా సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, మద్యపానం, ఆన్లైన్ మోసాలు వంటి అనేక కార్యక్రమాలపై ప్రజలకు చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు.సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే వెతికి బాధితులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి పౌరుడికి చట్టం ప్రకారం లక్షల న్యాయం కల్పించడం జరుగుతుందని పోలీస్ శాఖ యొక్క విధులు గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు : పోలీస్ అంటేనే భయపడిన కాలం నుండి ఏ సమస్య అయినా పోలీస్ ద్వారానే పరిష్కారం అని ప్రజలు విశ్వసించే స్థాయికి చేరడానికి తెలంగాణ పోలీసులు స్నేహపూర్వక విధానం అవలంభించడం వల్లే సాధ్యమైందని చిన్నకోడూరు ఎంపిపి మాణిక్యరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సురక్షా దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని, రాష్ట్ర పోలీసు శాఖ సమర్ధవంతంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు తర్వాత పోలీస్ వ్యవస్థ పనితీరులో మార్పును వివరించారు. సిద్దిపేట నియోజకవర్గంలో సిసి కెమెరాల ఏర్పాటు మంత్రి హరీశ్ రావు కృషి అన్నారు. ఒక్క ఫోన్ కాల్ తో ఘటనా స్థలానికి చేరుకుని భద్రత కల్పించే పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఉదయం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఏర్పాటు చేసిన రన్ ఫర్ హెల్త్ 5కి.మీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. రన్ ఫర్ హెల్త్ కార్యక్రమంలో పాల్గొని విజవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, యువతకు ఎస్ఐ శివానందం ధన్యవాదములు తెలిపారు. అనంతరం పరుగులో విజేతలు హేమంత్, కొమ్ము అజయ్, రాజిరెడ్డి లకు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, సిద్దిపేట గ్రామీణ సిఐ జానకి రాం రెడ్డి కలిసి షీల్డ్ అందజేశారు. నారాయణరావుపేట ఎంపిపి బాలమల్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఎంపిపి ఉపాధ్యక్షుడు కీసర పాపయ్య, అల్లీపూర్ సొసైటీ చైర్మన్ సదానందం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్, సర్పంచులు గాజుల బాబు, ఆంజనేయులు, కాల్వ ఎల్లయ్య, జయవర్ధన్ రెడ్డి, నాయకులు ఎల్లాగౌడ్, బాలు, లింగం, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గుడిమల్ల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సాధించిన విద్యుత్ ప్రగతిపై నేడు సమావేశం

నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్రావిర్భావం నుండి సిద్దిపేట జిల్లా పరిధిలో 4104.08 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ సరఫరా అభివృద్ధి జరిగింది. గృహ అవసరాలు, వ్యవసాయ అవసరాలకు, పారిశ్రామిక రంగానికి నిరంతరం విద్యుత్ సరఫరాను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు, నియోజకవర్గానికి నిధులను కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రజల అభివృద్ధికి కృషి చేసింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా -జూన్ 5 రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు.. ఏర్పడిన నాటి నుండి విద్యుత్ సరఫరా లో సాధించిన ప్రగతి పై సమావేశాలు నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు.

సిద్దిపేట నియోజకవర్గంలో సాధించిన విద్యుత్ ప్రగతి

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అన్ని రంగాలలో ఆదర్శంగా నిలపడానికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కోసం మంత్రి విద్యుత్తు రంగ అభివృద్ధి కోసం నిధులను కేటాయిస్తూ, విద్యుత్ సరఫరా లో ప్రగతిని సాధించారు. 53,367 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ల కోసం రూ 266.83 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది.

నియోజకవర్గంలో వినియోగదారుల సంఖ్య పెంపు

గృహ వినియోగదారులు 159900 నుండి 334171 పెరిగాయి, కమర్షియల్ వినియోగదారులు 14896 నుండి 41152 కి, వ్యవసాయ వినియోగదారులు 108103 నుండి 161470కి, పారిశ్రామిక వినియోగదారులు 2197 నుండి 3733కి, హెచ్ టి వినియోగదారులు 169 నుండి 486కి, ఇతర కేటగిరీల వినియోగదారులు 3954 నుండి 10415 కి పెరిగారు. మొత్తంగా చూసుకుంటే తెలంగాణ రాష్ట్రం రాకముందు 264233 మంది వినియోగదారులు ఉంటే ప్రస్తుతం నేడు 551427 మంది వినియోగదారులు ఉన్నారు. ఇలా ఏ రంగంలో చూసుకున్న రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అభివృద్ధి జరిగింది.

నియోజక వర్గ విద్యుత్ సరఫరా వ్యవస్థ

రాష్ట్రం ఏర్పడక ముందుకు నియోజకవర్గంలో 400 కేవీ సబ్ స్టేషన్లు 1 ఉంటే నేడు 3, 220 కేవీ సబ్ స్టేషన్లు 1 ఉంటే నేడు 3, 132 కేవీ సబ్ స్టేషన్లు 10 ఉంటే నేడు 14, ఈ హెచ్ టి పవర్ ట్రాన్స్ ఫార్మర్స్ లు 36 ఉంటే నేడు 121కి పెరిగాయి. రూ. 2576 కోట్ల వ్యయంతో ఈ సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

నేటి సదస్సును విజయవంతం చేద్దాం
మహేష్ , ఎస్ఈ, విద్యుత్ శాఖ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఏర్పడిన తర్వాత సిద్దిపేట నియోజకవర్గంలో జరిగిన విద్యుత్ సరఫరా అభివృద్ధిపై సమావేశం జరుగుతుంది. మంత్రి హరీష్ రావు సహకారం తోనే జిల్లావ్యాప్తంగా విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి జరిగింది. ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారులు, విద్యుత్ వినియోదారులు పాల్గొని విజయవంతం చేయాలి.

మంత్రి హరీశ్ రావు శుభాకాంక్షలు

నవ తెలంగాణ రాయపోల్



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు జన్మదిన సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకే వన్నెతెచ్చేవిధంగా మంత్రి హరీశ్ రావు పనిచేస్తారని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం చేస్తూ ప్రజానాయకుడుగా పేరుగాంచిన మంత్రి హరీశ్ రావుకు పుట్టినరోజు సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మాజీ ఎంపీపీ పంజాల కవిత శ్రీనివాస్ గౌడ్, తొగుట మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి, తొగుట మండల్ కోఆప్షన్ సభ్యులు ఖలీమొద్దిన్, సయ్యద్ నగర్ యువకులు షాదుల్ పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకం

నవ తెలంగాణ - గజ్వేల్



గజ్వేల్‌లోని అయ్యప్ప దేవాలయంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ స్వామికి పంచామృత అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా కొండపోచమ్మ దేవాలయం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ మాట్లాడుతూ అందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి రైతు బాగుంటే దేశం బాగుంటుందని ముక్కోటి దేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఏరువాక పూర్ణిమ పురస్కరించుకుని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుర్గం స్వామి, కల్లూరి సత్యనారాయణ, అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై కూలిన చెట్టు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మం డలంలోని ధర్మారం శివారు లక్కపల్లి గ్రామంలో ఆదివారం ఈదురుగాలుల బీ భత్సానికి చెట్టు ఇంటిపై కూలింది. ఇంట్లో ఉన్న గంధమాల ప్రభాకర్ అతని భార్య ముగ్గురు పిల్లలకు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా గంధమాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈదురు గాలులు ఎక్కువ రావడంతో ఇంట్లో కుటుంబ సభ్యులతో ఉన్నామని ఒక్కసారిగా ఇంటి పక్కనే ఉన్న నీలగిరి చెట్టు ఇంటిపై ఒక్కసారిగా కూలిపోవడంతో భయభ్రాంతులకు గురైనట్లు ఆయన తెలిపారు. తనకు తన భార్యకు పిల్లలకు చిన్న చిన్న గాయాలైనట్లు ఆయన తెలిపారు

గడ్డి తగలబెడుతుండగా రైతుకు తీవ్ర గాయాలు

నవ తెలంగాణ - దౌల్తాబాద్



గడ్డి తగల పెడుతుండగా రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని శేరుపల్లి బందారం గ్రామంలో ఆదివారం చోటు చేసు కుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన జక్కుల చంద్రయ్య అనే రైతు ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం ఉదయం తన వ్యవసాయ పొలం పనులు చేస్తున్న సమయంలో పక్కన పొలం వాళ్ళు గడ్డి తగలబెట్టారు. గాలి విపరీతంగా వీచింది. మంటలు, పొగ ఒకేసారి రావడంతో పాటు పొగ మధ్యలో చంద్రయ్య ఊపిరి ఆడక చంద్రయ్య పడిపోయాడు. తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే రైతులు108 వాహనానికి సమాచారం అందించారు. దౌల్తాబాద్ 108 సిబ్బంది నరసింహులు, నాగరాజులు సంఘటనా స్థలానికి చేరుకొని చంద్రయ్యను వైద్యం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. చంద్రయ్య పరిస్థితి తీవ్రంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని వైద్య సూచించారు.

బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు

నవతెలంగాణ- మర్కుక్



బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మండల బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ ్యక్షులు మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి, ఎంపీపీ పందు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన బంత్రోలియా శంకర్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం విషయం తెలుసుకొని మర్కుక్ మండల ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. సర్పంచ్ లు భాస్కర్, గడ్డం ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు పవన్ సింగ్, గ్రామస్తులు కృష్ణ, రమేష్, భీమ్ సింగ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన బుర్ర బాలయ్య(60) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, లింగ సత్యనారాయణ, పుట్ట రవి, లింగ మహేందర్ తదితరులున్నారు.

అభివృద్ధిలో మంత్రి హరీశ్‌రావు కీలకపాత్ర

నవతెలంగాణ- తొగుట



తెలంగాణ అభివృద్ధిలో మంత్రి హరీశ్ రావు కీలక పాత్ర పోషిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కోఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్ తో కలిసి మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం అనుక్షణం పరితపిస్తూ శ్రమిస్తున్న ప్రజా నాయకుడు నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.నాడు తెలంగాణ ఉద్యమంలో నెడు తెలంగాణ అభివృద్ధిలో హరీశ్ రావు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.నేడు ప్రాజెక్టుల నిర్మా ణంలో, చెరువు కుంటల పునరుద్ధరణలో,వైద్య ఆరోగ్య శాఖను ప్రజల వద్దకు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.సీఎం కేసీఆర్ అడు గు జాడల్లో హరీశ్ రావు మరింత ఉన్నత శిఖరాల కు చేరుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవ తెలంగాణ - సిద్దిపేట



వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు పుల్లూరి నాగరాణి పుట్టినరోజు సందర్భంగా నిరు పేద కుటుంబానికి చెందిన రాధ వివాహానికి పుస్తె మట్టెలు, చీర, గాజులు అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ జైన రాములు సహకారంతో అన్నపూర్ణ పథకం కింద 10 మందికి 10 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేశామని, మురికి వేణుగోపాల్(చిరు) సహకారంతో పెన్షన్ పథకం కింద 11 మందికి రూ 300 చొప్పున ఇవ్వడం ఇచ్చినట్లు తెలిపారు. శివానంద్ అండ్ కంపెనీ, శివకుమర్ సహకారంతో మార్కండేయ దేవాలయమునకు వాటర్ ఫిల్టర్ అందజేసినట్లు తెలిపారు. క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ పుల్లూరు శశాంక్, వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి, మాంకాళ సుప్రియ, తిమిశెట్టి వీరేశం, గందె శ్రీనివాస్, దొంతుల గురుచరణ్, పుల్లూరి శివకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

8న ఉచిత క్యాన్సర్ రోగ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 8న మండల కేంద్రంలోని ఎవాంజెలికల్ చర్చి అవరణంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, హార్వెస్ట్ మినిస్ట్రీస్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీయోను ఎవాంజెలికల్ చర్చి నిర్వాహకురాలు ఓరుగంటి మిరియం ఆదివారం తెలిపారు. నేటి నుండి 8 తేది మధ్యహ్నం 12 గం.వరకు వివరాలు నమోదు చేసుకున్న వారికే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని మండలంలోని అయా గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఉచిత క్యాన్సర్ రోగ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని మిరియం సూచించారు.వివరాల నమోదుకు 9701315161, 9494996906 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-తొగుట
అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం మండలం లోని కాన్గల్ గ్రామానికి చెంది న బత్తుల సిద్దయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ ఎఎంసి దోమ ల కొమురయ్య తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.వారి వెంట గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లింగు పల్లి బాల్ రాజు, నాయకులు మరుపల్లి రమేష్ గౌడ్, కర్నాకర్, మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా పత్తి రాజేందర్



నవ తెలంగాణ మిరు దొడ్డి
మిరుదొడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పత్తి రాజేందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఎల్లవేళలా పార్టీ కోసం పనిచేస్తానని ప్రభాకర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తా అని పార్టీని అన్ని రకాలుగా ఎదగడానికి కృషి చేస్తానని రాజేందర్ అన్నారు. అలాగే మిడిదొడ్డి మండల అధ్యక్షులు తోట అంజి రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి ,ఎంపీపీ సాయిలు , జడ్పిటిసి లింగం ఏఎంసీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు సర్పంచుల ఫోరం అధ్యక్షులు బాలరాజు కో ఆప్షన్ నెంబర్ హైమద్ పలు గ్రామాల సర్పంచులకు టిఆర్ఎస్ యూత్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి



నవతెలంగాణ-చేర్యాల
అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చేర్యాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో భూమిగారి దేవమ్మ (75) అనే వృద్ధురాలు తన ఇంట్లో అనుమానాస్పదస్థితిలో మరణించి ఉండడంతో చుట్టుపక్కల వారు గమనించి 100కు డయల్ చేశారు. దీంతో సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై యా. భాస్కర్ రెడ్డి అక్కడికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ ను పిలిపించారు. ఘటనా స్థలం నుండి కొద్ది దూరం వరకు వెళ్లిన పోలీస్ జాగిలం ఆగిపోవడంతో వృద్ధురాలి డెడ్ బాడీని మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



నవ తెలంగాణ-దౌల్తాబాద్
ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిన్నమొల్ల యాదగిరి (46) వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర (ప్యాషన్ ప్లస్ 36 23 గల వాహనం) అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టాడు. యాదగిరి రక్త గాయాలతో ఉన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటా హుటిన 108 వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే యాదగిరి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

సమాజ సేవకు పాటుపడాలి



నవ తెలంగాణ-దుబ్బాక
దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, హాస్పిటల్, మెడికల్ సంస్థల యజమానులు కేవలం వ్యాపార ధోరణే కాకుండా సమాజ సేవ కోసమూ పాటుపడాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సూచించారు. ఎవరమైనా ఒకరికి మరొకరు సహాయం చేసుకుంటేనే మన జీవితానికి సార్థకత లభిస్తుందన్నారు. ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బిటిఐ కళాశాల వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన దుబ్బాక మండల మెడికల్ అసోసియేషన్ భవనానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భూమి పూజ చేశారు. మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందన్నారు. మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు వడ్లకొండ శ్రీధర్, కార్యదర్శి బింగి ప్రభాకర్,మండలంలోని మెడికల్ షాపుల యజమానులు, డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ వెంకటయ్య,పిఏసిఎస్ వైస్ చైర్మన్ కల్వ నరేష్, కౌన్సిలర్ ఆస యాదగిరి పాల్గొన్నారు.

శరీర దారుఢ్యాన్ని పెంచుకోవాలి









నవతెలంగాణ జగదేవపూర్
జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం యువకులకు మూడు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణమూర్తి మాట్లాడుతూ యువకులు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శరీరం ధృఢంగా ఉండాలంటే ప్రతి రోజు వ్యాయామం తప్పకుండా చేయాలని తెలిపారు. అనంతరం పరుగు పందెంలో గెలుపొందిన విజేతలకు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బుద్ద నాగరాజు తన సొంత ఖర్చులతో టీ షర్ట్ లు అలాగే నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ ఎక్బాల్, ఏ.ఎస్ఐ రమణారెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య,వార్డు సభ్యులు కొంపల్లి మహేష్,గణేష్, వెంకటేశం, బుద్ద సత్యం, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, యువజన విభాగం నాయకులు ప్రశాంత్ పోలీస్ సిబ్బంది సుభాష్, చంద్రం,రాజు,రమేష్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మద్దూరు: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మద్దూరు పోలీసుల ఆధ్వర్యంలో దూల్మిట్ట మండల కేంద్రంలో 5కె రన్ నిర్వహించారు. 5కే రన్ ను సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు అనంతరం సిఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు 5కె రన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు 5కే రన్ లో యువకులు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ గౌడ్, సీనియర్ క్రీడాకారులు నాచగోని వెంకట్ గౌడ్, నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : రన్నింగ్ చేయడంతో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ అన్నారు . ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా రన్నింగ్ ,వాకింగ్ ,ధ్యానం చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 5కే నిర్వహించినట్లు తెలిపారు. రన్నింగ్ లో రాణించిన విజేతలకు మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సిఐ ఎర్రల కిరణ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ ములుగు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం సందర్భంగా ఎస్సై రంగాకృష్ణ ఆధ్వర్యంలో 5కె రన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ జహంగీర్ డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా కె.వి.ఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్రెడ్డిలు హాజరయ్యారు. హాఫ్ కిరణ్ ప్రోగ్రాం లో విజేతలు విన్నర్ మహేష్ రన్నర్ రవితేజలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి సర్పంచ్ హంస మహేష్ యాదవ్ క్షీరసాగర్ సర్పంచ్ కాయితి యాదమ్మ నరసింహ రావు పాల్గొన్నారు

నవతెలంగాణ-బెజ్జంకి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, యువత 5కే రన్‌లో పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలతో పాటు అత్యవసర సేవలు అందిస్తుందని ఎస్ఐ ప్రవీణ్ రాజు అన్నారు.అనంతరం 5కే రన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు సాధించిన బోనగిరి అజయ్, అరవింద్, శ్రావణ్‌కు బీఆర్ఎస్ నాయకులు ప్రోత్సాహక బహుమతులందజేశారు.

గ్రామాల స్వచ్ఛతే లక్ష్యం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామాలను స్వచ్ఛతగా ఉంచాలనే లక్ష్యంతో యువకులు గత కొన్ని వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపడుతున్నారు. తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో మేకిన్ మల్కాపూర్ యూత్ ఆధ్వర్యంలో 362 వారాలుగా చేపడుతుండగా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ 268 వారాలుగా స్వచ్ఛభారత్ చేపడుతూ అనేక గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మల్కాపూర్‌లో యువతతో కలిసి గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్ గ్రామ నాయకులు కలిసి గ్రామంలోని ఆరవ వార్డులోని దుర్గామాత ఆలయం వద్ద వీధులలో చీపుర్లతో ఊడ్చారు. అలాగే ఎండాకాలం కావడంతో నాటిన మొక్కల వద్ద పాదులను తీసి నీటిని పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, గ్రామ పాలక వర్గ సభ్యులు, మేకిన్ మల్కాపూర్ యువకులు, మహిళలు పాల్గొన్నారు. అలాగే మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు 268వ వారం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామీణ హరిత వనం పార్కులో చేపట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన బుద్ధుడి విగ్రహం చుట్టూ పేరుకున్న పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి శుభ్రం చేశారు. మొక్కల వద్ద పాదులను తీసి నీటిని పోశారు. అనంతరం వేసవికాలం కావడంతో పక్షులకు నీటిని, ఆహారాన్ని ఉంచే విధంగా చెట్లకు తొట్లను, సీసాలలో నీటిని ఉంచి చెట్లకు కట్టారు దాంతో చిన్న చిన్న పిచ్చుకలకు పక్షులకు నీటిని అందుబాటులో ఉంచారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



నవ తెలంగాణ దౌల్తాబాద్
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గాజులపల్లి లో సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ని యువకులకు మూడు రోజులపాటు పాటల పోటీలను నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే గెలుపొందిన విజేతలకు గ్రామ సచివాలయ ఆవరణలో ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం క్రీడాకాలను ఉద్దేశించి సర్పంచ్ అప్ప వారు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన గ్రామంలో గ్రామస్థాయి క్రీడలను నిర్వహించడం మనకెంతో సంతోషకరమన్నారు . గ్రామ యువకులు వాలీబాల్ ,క్రికెట్ ,కబడ్డీ ఆటలలో మన గ్రామ యువకులు పాల్గొడం సంతోషకరమన్నారు. అదే మాదిరిగా మనం ముందు ముందు మనం మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి మండలంలోని ఆదర్శంగా నిలవాలని యువత చైతన్యం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గన్నమనేని లక్ష్మీ మోహన్ రావు , గాడి రాజు, కరుణాకర్, దాసరి రాజు ,దాసరి కనకరాజు ,బాసంగారి నరేందర్ రెడ్డి, తో పాటు క్రీడాకారులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ ములుగు
వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడూరి భూపాల్ రెడ్డికి పుట్టినరోజు సందర్భంగా పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి జహంగీర్ పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్డు

నవతెలంగాణ-తొగుట
నూతనంగా నిర్మించిన రోడ్ చితికి జతికి పోతుంది. మండలం లోని వాగ్ గడ్డ నుండి చందా పూర్ మీదుగా కొల్గూరు ఎక్స్ రోడ్ వరకు దశాబ్దాల క్రితం నిర్మాణం చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేయడంతో పూర్తిగా ధ్వంసం అయింది. కట్ట నిర్మాణం కోసం భారీ వాహనాలలో నల్ల మట్టి ని తరలించడం వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడిం ది.గత సంవత్సరం ఆగస్టు నెల నుండి రోడ్ పై వాహనాలు తిరుగ లేకుండా చితికి పోయింది.ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు నాయకుల దృష్టి కి తీసుకెళ్లారు. మల్లన్నసాగర్ పనులు పూర్తి కావడంతో రూ.3.40 కోట్లతో రోడ్ నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేశారు. పాత బిటిని తొలగించి మట్టి, మెటల్ వేసి నిర్మాణం చేశారు. వాహనాలు పక్కకు దిగితే రోడ్ జతికి బీటలు వారు తుంది.దీని వల్ల వర్షాకాలం ప్రారంభం అవుతున్నం దున వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ప్రయాణికులు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. నాణ్యత లోపంతో నిర్మాణం చేయడమే ఇందుకు కారణం అని ఆరోపిస్తున్నారు.అదేవిధం గా రోడ్ కు రెండు వైపులా మట్టిని రులర్ తో తొక్కించలేదు.

